విద్యాప్రమాణాల నిర్ధారణలో ఎన్‌బీఏ కీలకం

కార్యశాలలో ఎన్‌బీఏ ఛైర్మన్ అనిల్ డి.సహస్రబుద్ధే, వీసీ టీకేకే రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: విద్యా ప్రమాణాల నిర్ధారణలో ఎన్‌బీఏ కీలకంగా వ్యవహరిస్తుందని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడియేషన్(ఎన్‌బీఏ) ఛైర్మన్ అనిల్ డి.సహస్రబుద్ధే అన్నారు. బుధవారం జేఎన్‌టీయూ, ఎన్‌బీఏ ఆధ్వర్యంలో జేఎన్ ఆడిటోరియంలో 'అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అండ్ అక్రిడియేషన్'పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యశాలను ఆయన ప్రారంభించారు. ఎన్‌బీఏ ప్రోగ్రాం అవుట్‌కమ్, స్వీయ మూల్యాంకన నివేదికలలో మార్పు జరిగినట్లు చెప్పారు. జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాల ప్రధాన సమస్యలైన ఆచార్య నియామకాలు లేకపోవడం, ఆర్థిక పరిమితులు, క్లిష్టమైన గుర్తింపు విధానం తదితరాలను ప్రస్తావించారు. రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎన్‌బీఏ గుర్తింపు విధానం, సవాళ్లు, విద్యాసంస్థల కార్యాచరణపై చర్చ జరిగింది. జేఎన్‌టీయూ ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.గిరిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాసా మెంబర్ సెక్రటరీ డాక్టర్ అనిల్‌కుమార్, ఒడిసా ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చదువు వాటా పెరిగింది!

- విద్యాశాఖకు రూ.23,108 కోట్లు
- గత బడ్జెట్ కంటే రూ.1,816 కోట్లు అధికం

తెలంగాణ పబ్లిక్ స్కూళ్లకు రూ.500 కోట్లు

శాఖల వారీగా కేటాయింపులు

శాఖ	నిర్వహణ పద్దు	ప్రగతి పద్దు	మొత్తం
పాఠశాల విద్య	16,298	3,166	19,464
ఉన్నత, సాంకేతిక విద్య	3,009	635	3,644
మొత్తం	19,307	3,801	23,108

విద్యకు ఏ ఏడాది ఎంత వాటా?	2019-20	2020-21	2021-22	2022-23	2023-24	2024-25	2025-26
	6.77%	6.60%	6.78%	6.24%	6.57%	7.31%	7.57%

వర్సిటీల అభివృద్ధికి రూ.500 కోట్లు

- గత బడ్జెట్‌లో రూ.500 కోట్లకు రూ.200 కోట్లే విడుదల
- ఓయూ, మహిళా వర్సిటీలకు చెరో రూ.100 కోట్లు

కోర్సుల ప్రమాణాల ఆధారంగానే ఎన్‌బీఏ గుర్తింపు

వర్క్‌షాపును ప్రారంభిస్తున్న ఎన్‌బీఏ ఛైర్మన్ అనిల్ డి. సహస్రబుద్ధే, జేఎన్‌టీయూహెచ్ వీసీ

ఛైర్మన్, ప్రొఫెసర్ అనిల్ డి. సహస్రబుద్ధే

కేపీహెచ్‌బీకాలనీ: అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న కోర్సులకు మాత్రమే నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు లభిస్తుందని ఎన్‌బీఏ ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి. సహస్రబుద్ధే అన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల కోసం 'అవుట్ కం బెస్డ్ ఎడ్యుకేషన్ అండ్ అక్రిడేషన్' అనే అంశంపై బుధవారం జేఎన్‌టీయూహెచ్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్, జేఎన్‌టీయూహెచ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్‌షాపులో జేఎన్‌టీయూహెచ్ వీసీ, ప్రొఫెసర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ఎన్‌బీఏ మెంబర్ సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్, ఒడిశా స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ, ప్రొఫెసర్ ఎస్.ఎస్. పట్నాయక్, ప్రొఫెసర్ ఆర్.వి. రంగనాథన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ ఛైర్మన్, ప్రొఫెసర్ అనిల్ డి సహస్రబుద్ధే మాట్లాడుతూ.. కళాశాలలు ఎన్‌బీఏ అక్రిడిటెడ్ అని రాసుకోవద్దన్నారు. ఎన్‌బీఏ గుర్తింపు కళాశాలలకు రాదని, అందులో అందిస్తున్న కోర్సులకు మాత్రమే వస్తుందని స్పష్టం చేశారు. ఎన్‌బీఏ గుర్తింపు పట్ల అవగాహన కల్పించేందుకు వర్క్‌షాపులు దోహదపడతాయని తెలిపారు. మెరుగైన ప్రమాణాలతో నిర్వహించే కోర్సులకు మూడు నుంచి ఆరేళ్ల వరకు గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీలను ఆశ్రయించే అవసరం లేకుండ స్వీయ మూల్యాంకనం చేసుకోవచ్చని తెలిపారు. తొమ్మిది విభిన్న ప్రమాణాలను ఆధారంగా చేసుకొని సాగే గుర్తింపు ప్రక్రియకు వెయ్యి మార్కులను కేటాయించగా.. అత్యధిక మార్కుల ఆధారంగా గ్రేడింగ్ విధానంలో గుర్తింపు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

www.andhrajyothy.com | ఆంధ్రజ్యోతి

కోర్ బ్రాంచిలపైనే మౌలిక సదుపాయాల భవిష్యత్

- నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ చైర్మన్ సహస్రబుద్ధే

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): [illegible]

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

జేఎన్టీయూహెచ్‌లో జరిగిన సదస్సులో పాల్గొన్న అనిల్ సహస్ర బుద్దే, కిషన్ కుమార్ రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 19: అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను నిర్ధారించడంలో ఎన్‌బీఏ కీలకమైనదని ఎన్‌బీఏ ఛైర్మన్ అనిల్ డి సహస్ర బుద్దే అన్నారు. బుధవారం జేఎన్టీయూహెచ్ వర్సిటీలో అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అండ్ అక్రిడేషన్ వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్సిటీ ఐక్యూఏసీ (వాటర్ రిసోర్స్) డైరెక్టర్ ఎంవీఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎన్‌బీఏ ఛైర్మన్ అనిల్ డి సహస్ర బుద్దే, వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డి. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఎన్‌బీఏ సెక్రెటరీ మెంబర్ అనిల్ కుమార్, ఒరిస్సా ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్.ఎస్.పట్నాయక్, ఎం.ఎస్. రామయ్య యూనివర్సిటీ డీన్ ఆర్.వి. రంగనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ అట్రిబ్యూట్స్ ప్రొఫెషనల్ కాంపిటెన్సీస్ వెర్షన్ 4 ప్రవేశపెట్టామని, ఎన్‌బీఏ ప్రోగ్రాం అవుట్ కమ్, స్వీయ మూల్యాంకన నివేదికలో మార్పులు చోటు చేసుకున్నట్లు తెలిపారు. వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ మాట్లాడుతూ.. ఆచార్యుల నియామక లోపం ఆర్థిక పరిమితులు క్లిష్టమైన గుర్తింపు విధానాలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ ఫ్యాకల్టీగా పరిగణించాలని తద్వారా స్టూడెంట్ ఫ్యాకల్టీ రేషియో లెక్కింపు సమయంలో అనుకూలంగా ఉంటుందని ఎన్‌బీఏ అధికారులను కోరారు. అలాగే ఎన్‌బీఏ యూజీసీ ఏఐసీటీఈ ఫార్మసీ కౌన్సిల్ లాంటి సంస్థలు విలీనమై సమగ్ర గుర్తింపు విధానం తీసుకురావాలని కోరారు.